AP 4PG 21 01 2025 TUESDAY qxp_Layout 1 20-01-2025 09:36 PM Page 1





# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి

5

మంగళవారం 21-01-2025




# సచివాలయం ఉద్యోగ సమస్యలపై మా సంపూర్ణ మద్దతు

## - బి. ఎస్. పి రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

అనంతపురం, జనవరి 20 (అనంత ప్రభ)

సచివాలయం ఉద్యోగులకు అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం. 1,23,000 మంది ఉద్యోగుల్లో 90% మా బహుజన ఉద్యోగులే ఉన్నారు.

మూలిగే నక్క మీద తాటికాయపడినట్టు ఉంది సచివాలయం ఉద్యోగుల పరిస్థితి.

గత ప్రభుత్వమే వాళ్ళ సచివాలయ వ్యవస్థని స్థిరీకరించకుండా , క్రమబద్ధం లేకుండా, జాబ్ చాట్ , మెరిట్ లిస్టు, ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేసి పోతే ,అదే ఉద్యోగులు కొత్త ప్రభుత్వాన్ని ఓటేసి ఎన్నుకున్నందుకు ఈ ప్రభుత్వం తీవ్ర అన్యాయమే చేస్తుంది.

రేషనలైజేషన్ పేరుతో వాళ్లను మోసం చేయాలని చూస్తుంది. 1 లక్ష,23 వేల ఉద్యోగులు నీ ప్రమోషన్ ఏంటి అని ప్రశ్నిస్తే ఎవరు చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వ పరిపాలన ఉంది అంటే ఎంత సిగ్గుచేటు అర్థం చేసుకోవచ్చు,

వాలంటీర్ వ్యవస్థని తీసివేయడం వాలంటీర్ల పని సెక్రటరీలతోనే చేయించడం వల్ల చివరికి పెద్ద పాలేరుగా వాళ్ల పరిస్థితిగా మారింది. సచివాలయం ఉద్యోగులందరికీ జాబ్ ఉంది కానీ జాబ్ చాట్ లేదు యమ్ ఎస్ యమ్ ఈ సర్వవే ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ వర్క్స్,అపకో బ్యాంక్స్ బ్యాంక్స్ సర్వే బ్యాంకులు చేసే డ్యూటీ, యన్. పి. సి. ఐ ,జి యో ట్యాగ్ , ఇలాంటి సర్వేలన్నీ ఒక ఏజెన్సీ ద్వారా చేయించకుండా వాళ్లకు సంబంధంలేని వర్కులన్నీ ,జాబ్ చాటు అమలు చేయకపోవడం వల్ల దాదాపు మిగిలిన డిపార్ట్మెంట్లు ఏ వర్క్ ఉన్న సచివాలయం ఉద్యోగులకే అప్పగించి బలవంతంగా , నోటీసులు ఇచ్చి ,సస్పెండ్ చేస్తామని బెదిరించి కేవలం వాళ్ళని అటెండర్ ,ఆఫీస్ బాయ్ కంటే హీనంగా పనిచేపిస్తున్నారు. ఒక్కొక్క ఇంటికి సర్వే పేరుతో కొన్ని వందల సార్లు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాగా కొన్ని వందల ఇల్లు ఒక్కొక్క సెక్రటరీకి అప్పగించారు.

ఇప్పటికీ రాష్ట్రంలో డి. ఏ ,ఐ. ఆర్.,పి. ఆర్. సి. అమలు ,నోషనల్ ఇంక్రిమెంట్ పెండింగ్ ఉన్న, ఆర్థిక విషయాలు సంబంధం లేని పెన్, పేపర్తో సాల్వ్ అయ్యే సమస్యలు యునప్పటికీ ఒక్కటి కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలను ఒక పి. ఎచ్. పి. ఎచ్. డి చేసిన వాళ్ళని పాలేరు మేస్త్రీలుగా చేసే జీవో నెంబర్ 423 ఇప్పటికీ వెనక్కి తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట.

లిప్రధానమైన డిమాండ్లు:

1) ఉద్యోగుల అభీష్టం మేరకు మాతృ శాఖలో విలీనం చేయాలి

2) జి. ఓ. 423రద్దు చేసి శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు కూడా ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు టైమింగ్స్ పెట్టాలి

3) మెరిట్ లిస్ట్ ఇచ్చి ప్రమోషన్ చానల్ ని వెంటనే ప్రకటించాలి

4) గతంలో పెండింగ్లో ఉన్న డి. ఏ.,ఐ. ఆర్.,.పి ఆర్. సి.నోషనల్ ఇంక్రిమెంట్ ,

ప్రమోషన్లను వెంటనే ప్రకటించాలి. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి, సచివాలయ మంత్రి గారికి, చీఫ్ సెక్రటరీ గారి దృష్టికి కూడా తీసుకెళ్తాం.

డిమాండ్లు నెరవేరని పక్షంలో మా బహుజన ఉద్యోగుల సమస్యలకై బహుజన ఉద్యోగ సంఘాలు మరియు ఇతర ఉద్యోగ సంఘాలు అన్నింటితోను మమేకమై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి నాంది పలుకుతామని విజ్ఞప్తి చేస్తున్నాం



# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా



శింగనమల, జనవరి 20 (అనంత ప్రభ)

ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం. వేలదా మంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుంది.

నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి వస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసింది.

విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు.

ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది.

ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించింది. స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయం.

1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించింది. అందుకు ఎర్రెన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫెర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంటు కూడా ఏర్పాటు చేశారు.

ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబు తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరు

# మదాసి కురువ ముమ్మాటికి 'ఎస్సీ' యే.

ఉరవకొండ, జనవరి 20 (అనంత ప్రభ)

వారి ప్రధాన వృత్తి గొర్రెలు పొట్టేలు పెంపకం దారులు. కురువలను ఎస్సీలుగా గుర్తించింది. ఉమ్మడి రాష్ట్రమైన తెలంగాణలో అప్పట్లో వీరిని ఎస్సీలుగా ప్రభుత్వం గుర్తించింది. విభజన ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ బీసీలుగా గుర్తిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం అంటూ కురువ యువకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

– ఉరవకొండ నియోజకవర్గంలో వీరు సుమారు 40000 ఓటర్లు ఉన్నారు. విడపనకల్ మండలంలో మొదటి స్థానంలో ఉండగా వజ్రకరూరు మండలంలో రెండో స్థానంలో ఉన్నారు. ఉన్నారు బెలుగుప్ప మండలం మొత్తం వెరసి 40,000 మంది ఓటర్లు ఉన్నారు.

– ప్రభుత్వ అధికారుల దృష్టికి మదాసి కురువ ఎస్సి సర్టిఫికెట్ మంజూరు చేయాలని విన్నవించిన, తగిన ఆధారాలు సమర్పించిన విడపనకల్ మండల రెవెన్యూ అధికారులు అవగాహన రాహిత్యంతో పెడచెవిన పెట్టారని ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా విడపనకల్ మండల రెవెన్యూ అధికారులు మదాసి కురువలకు బీసీ కులం గా పరిగణిస్తుంటే, ఇదే కులాన్ని పామిడి మండల రెవెన్యూ తాసిల్దారు కార్యాలయ అధికారులు ఎస్సీ కులంగా పరిగణిస్తూ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. ఒకే కులాన్ని ఒకచోట బీసీలుగా మరొకచోట ఎస్సీలుగా ఎలా పరిగణిస్తారు అలాగే విడపనకల్ మండలంలో బీసీలు అయినా మదాసి కురువలు పామిడి మండలంలో ఎలా ఎస్సీ కులంగా ధ్రువీకరిస్తూ పత్రాలు మంజూరు చేశారని అధికారుల తిరకాసు అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు.




– ఇది ఇలా ఉండగా మదాసి కురువ కులానికి చెందిన కొట్టాలపల్లి గ్రామవాసి కురువ లక్ష్మీనారాయణ సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్సి కమిషనర్ ను స్వయంగా కలిసి తమ గోడును విన్నవించారు. అలాగే ప్రభుత్వం నియమించిన ఎస్సీ కమిషనర్ దృష్టికి రాతములకంగా ఫిర్యాదు చేశారు. తమరు ప్రభుత్వం ఎస్సీలుగా గుర్తించిందని అధికారులు మాత్రం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంలో వివక్షత చూపిస్తున్నారంటూ ఆరోపించారు. తద్వారా రిజర్వేషన్ సౌకర్యాన్ని, ఉద్యోగ అవకాశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కావలసి వస్తుందంటూ ఎస్సీ కమిషనర్ ఎదుట

– ఎకరువు పెట్టారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి తగు నివేదిక సమర్పించి తదుపరి చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వానికి నివేదిక సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చినట్లు కొట్టాలపల్లి కురువ లక్ష్మీనారాయణ తెలిపారు..

# కూడేరులో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ శ్రీనివాసులు

కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోనే పశు వైద్య కేంద్రం నందు సోమవారం రోజున అంటే అనగా 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. ఈ పశు వైద్య శిబిరాన్ని డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల పశువుల రైతులు మూగజీవాల పట్ల జాగ్రత్త వహించాలని లేగా దూడల్లో నట్టల సమస్య వల్ల చిన్న వయసులోనే దూడలు మరణించడం జరుగుతుందని ముఖ్యంగా పశువులు మేత, నీరు తీసుకొనే సమయాల్లో కలుషితమైన నీరు, కలుషితమైన గడ్డిని తీసుకోవడం వల్ల నోటి ద్వారా పశువుల జీర్ణాశయంలోకి అంతఃపరాన్నా జీవులైనా బోద్ది పురుగులు, ఎలికి పాములు, జలిక పురుగులు, నులిపురుగులు, లాంటి సమస్యలతో లేగా దూడలు మరణించే ప్రమాదం ఉన్నందున పశువుల రైతులు పాడి పశువులు పట్ల సరైన సమయాలలో తగు జాగ్రత్తలు పాటించి చికిత్స పొందడం వల్ల లెగ దూడల ను కాపాడుకోవచ్చుని డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు. అదేవిధంగా పశువులకు నట్లల సమస్యలను రైతులు సులభంగా గుర్తించవచ్చని పశువులకు చర్మంపై వెంట్రుకలు రాలిపోవడం, కంటి నుండి నీరును కార్చడం, కడుపు ఉబ్బడం, పేడను విసర్జించినప్పుడు దుర్వాసన రావడం వంటి వాటితో నట్లల సమస్యను సులభంగా గుర్తించవచ్చు. దాంతో పాల ఉత్పత్తులు కూడా పూర్తిగా తగ్గిపోవడం జరుగుతుంది. పశువులలో నట్లల సమస్యలను నివారించాలంటే దూడ పుట్టినప్పుడు నుండి మూడు నెలల వరకు ప్రతి 15 రోజులు ఒకసారి నత్తల నివారణ మందులను పశు వైద్యాధికారి సలహాలు మేరకు వాడాల్సి ఉంటుందని డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు.



పశువులలో మినరల్ మిక్సర్ అనేది పుట్టినప్పటి నుండి పెరుగుదల వరకు పశువు ఆరోగ్యం గా ఉండేందుకు దోహదపడుతుంది. అలాగే పుట్టబోయే దూడలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. పాల ఉత్పత్తులు కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది. అలాగే ఈ పశువైద్య శిబిరంలో పశువులకు వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించి పశువులకు తగు మందులతోపాటు, టీకాలు కూడా వేయడం జరిగింది. ముఖ్యంగా పశువులలో ఎప్పటికప్పుడు పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పశువుల ఆరోగ్య పరిస్థితి పట్ల పశువుల రైతులు తగు జాగ్రత్త పాటించాలని సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల రైతులకు డాక్టర్ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ,పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎల్ ఎస్ ఏ భాగ్యలక్ష్మి, ఏ హెచ్ ఏ భవాని, యశోద, దామోదర్, రామాంజనేయులు, రఘువర్ధన్, మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, గొల్ల వెంకటేశులు, ఎడమల శివయ్య, దామోదర్ నాయుడు, చిన్న ఈశ్వరయ్య, కాంట్రాక్టర్ వెంకటప్ప పశువుల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించిన మాల మహానాడు నాయకులు

యాడికి, జనవరి 20 (అనంత ప్రభ)

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు మాల మహానాడు యాడికి మండల నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లాలో ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటిస్తున్న సందర్భంగా అతనికి కలెక్టర్ కార్యాలయంలో మాల మహానాడు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కేవలం ఎస్సీ వర్గీకరణ జరిగిందని, ఇప్పుడు రాష్ట్రం విడిపోయి కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినారు, అయితే అన్ని కులాలలోనూ సరైన కుల గణన మరియు జన గణన చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగపరంగా కాకుండా అధికంగా జనాభా గల మాల మరియు మాల ఉపకులాలలో కొన్ని కులాలను చేర్చడం సరైనది కాదని, ఈ వర్గీకరణ అంశం మాకు అన్యాయం చేస్తుందని కావున మాకు న్యాయపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని వర్గీకరణను మేము వ్యతిరేకిస్తున్నట్లు తెలుపుతూ, ఎస్సీ రిజర్వేషన్ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన 341 ఆర్టికల్



సవరణ ప్రకారం జరగాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా ప్రకారం వర్గీకరణ జరగాలని, పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచాలని మొదలైన వాటిపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ విజయకుమార్, జాయింట్ సెక్రటరీ రత్నకుమార్, మండల అధ్యక్షుడు టి సురేష్ మరియు నగరూరు బాలముని తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం చేయాలి

అనంతపురం, జనవరి 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఏక సభ కమిషన్ చైర్మన్ ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మరియు వారి బృందం కలిసి ఎస్సీ వర్గీకరణ భారత రాజ్యాంగం ద్వారా షెడ్యూల్ కులాలకు 1956 నుండి నేటి వరకు 59 కులాలకు అందవలసిన రిజర్వేషన్లు ఒక మాల సామాజిక వర్గానికి చెందుతున్నడంవల్ల మాదిగ మాదిగ ఉపకులాలు రిజర్వేషన్ ఫలాలు అందక ఎక్కడ ఉన్న వారు అక్కడే ఉండడం వల్ల అభివృద్ధి చెందడం లేదని అదేవిధంగా 1994లో ఎమ్మార్పీఎస్ పై ఏర్పడి 30 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్న గత ఐసి కమిషన్ రామచంద్ర రాజు మరియు ఇలాంటి పెరిగినప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ఇప్పుడున్న



కమిషన్ ఎస్సీ వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు జిల్లా కన్వీనర్ నక్కల ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు నరసింహుడు ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు

# రైతు, కార్మికుల రుణభారం.. కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ వరం.

## - మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన.

ఉరవకొండ, జనవరి 20 (అనంత ప్రభ)

మోదీ గారు 'సబ్కా సాత్, సబ్కా వికాస్' అని ప్రచారం చేస్తుండగా, దురదృష్టవశాత్తు అది కార్పొరేట్ అనుకూల ఎజెండాను అమలు చేస్తోంది. రైతులు మరియు కార్మికుల రుణభారాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్ సంస్థలు రూ. 16 లక్షల కోట్ల భారీ రుణ మాఫీ చేయడం విడ్డూరంగా ఉందంటూ సిపిఎం పార్టీ దాని అనుబంధ సంస్థలు గాంధీ విగ్రహం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మూడు వ్యవసాయ చట్టాలను తక్షణం రద్దు పరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు కార్మికుల పాలిట రుణభారాన్ని మోపుతూ మరొక పక్కా కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేస్తూ ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తుందంటూ దుమ్మెత్తి పోశారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.




ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నెట్యం మధుసూదన్ నాయుడు,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి రైతు సంఘం నాయకులు సీనప్ప వెంకటేశులు వీరాంజనేయులు రవికుమార్ మురళి సిద్ధప్ప రామాంజనేయులు నాయక్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్టు



యాడికి, జనవరి 20(అనంత ప్రభ)

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి మండలం గుడిపాడు గ్రామ సమీపంలోని కంపచెట్లలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను తన సిబ్బందితో అరెస్టు చేసి వారి వద్ద నుండి 24200 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు యాడికి సీఐ ఈరన్న తెలిపారు. యాడికి మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని మరియు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల గురించి గానీ గొడవల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు గాని, యాడికి పోలీసు వారికి గానీ తెలియజేయాలని సి ఐ తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. డోన్ పట్టణంలో నివసిస్తున్న జాఫర్ సాహెబ్ ( హెడ్ కానిస్టేబుల్) 22వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య ఖాజాబీ అన్నదానం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజాబీ కుమారులు చాంద్ బాషా, సత్తార్ వలి, కోడళ్ళు జకియా, సబిహా, కూతుర్లు షహనాజ్, షహజాది మరియు మిత్రులు నాగాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పండ్ల తోటల పెంపకం లో ఉపాధి బిల్లులు మంజూరు చేయండి
## రైతు సుబ్బరాయుడు ఆవేదన



శింగనమల, జనవరి 20 (అనంత ప్రభ)

శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామానికి చెందిన రైతు సుబ్బరాయుడు తనకున్న పొలంలో 150 మామిడి మొక్కలుగత నాలుగు నెలలు క్రిందట నాటానని, ఇంతవరకు ఉపాధి బిల్లులు మంజూరు చేయకుండా నన్ను ఆఫీసు చుట్టూ తిప్పుకుంటున్నారని, రైతు సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు, రైతులకు పార్టీలను అంటగడుతూ బిల్లులు మంజూరు చేయుటలో జాప్యం చేస్తున్నారని, గత నాలుగు నెలల నుండి కాళ్ళు అరిగేలా తిరిగిన అధికారులు స్పందించలేదని, మీడియా ముందు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని కోరారు,

## గతములో రీసర్వే చేసిన గ్రామ భూసమస్యలు సత్వరమేపరిష్కారము చేయాలి



శింగనమల, జనవరి 20 (అనంత ప్రభ)


సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర భూముల రీసర్వే సమస్యలపైనిరసన తధనంతరము స్పందన కార్యక్రమంలో తహశీల్దారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

రీసర్వే చేసిన గ్రామాలలో మండలముతోపాటు జిల్లా వ్యాప్తంగా భూతగాధాలు అయిన గట్లు సమస్యలు,రస్తా వివాధాలు, ఒకరి సర్వే నెంబరు పోలములో మరోకరిఆధీనములో ఉండడము,భూఅక్రమణలు, తోపాటు అనేకమైన భూసమస్యలు,మరియు రీసర్వే గ్రామాల రైతుల సమస్యలు కోకోల్లలు ఎందుకనగా,రీసర్వే గ్రామాలలో నిధులు దుర్వినియోగము తప్పా రైతులకు ఓరిగింది ఏమి లేదు, రీసర్వే వల్ల భూ వీస్తీర్ణము చాలా తగ్గి పోయింది,రైతులు బ్యాంకులలో ఋణాలు తీసుకోవాలన్నా అనేకమైనఇబ్బందులు జాయింట్ ఎల్పి నెంబర్లురైతులకు కేటాయించడమువలన వారసులకు రిజిష్ట్రేషన్ చేయడానికి అవకాశములేదు మరోకరికి అమ్ముకోవడానికి వీల్లేదు,రైతులు బిందూ,తుంపెర సేద్యపరికరములు తీసుకోవడానికి అవకాశము లేదు ఇలా అనేకమైన సమస్యలు కావున ఇప్పటికైనాప్రభుత-వ్యము రైతుల భాధలు క్షేత్రస్థాయి లో పరిశీలించి గతప్రభుత్వము లో చేసిన రీసర్వే గ్రామ ఎల్పి నంబర్లును రద్దు పరచాలి,లమిగతా గ్రామాలలో రీసర్వే చేపట్టకూడదు,2020అడంగల్ వన్ బీ ప్రకారము అన్ లైన్ లో నమోదు చేసి ఈ పాసుపుస్తకములు రైతులకు అందించాలని సీపీఐరైతుసంఘము ద్వారా డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మరియు సిపిఐ రైతుసంఘము నాయకులు నాగబయన్న, చెన్నప్ప ,రామాంజినేయులు, ప్రభాకర ,తాతయ్య ,ఆదెన్న, వెంకటరాముడు ,నాయక్, తదితరులు పాల్గొన్నారు

## భూముల రీ సర్వేలో సర్వేకు అధికారులకు సహకరించండి



కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామ రెవెన్యూ నందు 23-1-2025 న సర్వే నంబర్ల 131,139,213,214,215,175, 176,177 లలో రీ సర్వే అధికారులు సర్వే నిర్వహిస్తారు. కావున ప్రతి ఒక్క రైతులు రీసర్వ అధికారులకు సహకరించాలని తెలియజేయడమైనది. ఇప్పటికి రీ సర్వే జరిగి దాదాపు 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అంటే 1910- 1920 మధ్యకాలంలో బ్రిటీష్ వారి అప్పటికి అందుబాటులో ఉన్నటువంటి గొలుసులతో భూమి రీ సర్వే ను నిర్వహించి ఖచ్చితమైన కొలతలు నిర్వహించినప్పటికీ , ఇప్పుడు ఉన్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ కొలతల మేరకు ఒక ఐదు సెంట్ల అటో ఇటో తేడాతో రీ సర్వేను నిర్వహించడం జరుగుతుందని రైతులు రీ సర్వే అధికారు సహకరించి రీ సర్వే చేయించుకోవాల్సి ఉంటుందని రైతులు ఎవరి పొలం వద్ద వారు ఉండి భూమికి సంబంధించిన ఆధారాలతో రీ సర్వే అధికారులకు సహకరించాలని రైతుల భూములు గట్ల మధ్య సర్వే నంబర్ల మధ్య తేడాలో ఒక ఐదు సెంట్ల అటు ఇటు రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఫీల్డ్ నందు రైతులు మీయొక్క పాస్ బుక్కులు, ఆధార్ జిరాక్స తో పాటు పాస్ ఫొటోలతో సంతకం కూడా చేయవలసి ఉంటుంది.కావున ప్రతి ఒక్కరు హాజరై రీ సర్వే అధికారులకు సహకరించి సర్వే చేయించుకోవాలని కోరడమైనది.

## సూర్యదేవ స్థానంలో ఆధి పత్య పోరు.
## -3,4 ఫిబ్రవరిన రథ సప్తమీ వేడుకలు.



ఉరవకొండ, జనవరి 20 (అనంత ప్రభ)

మండల పరిధిలోని బూ ధగ వి సూర్యనారాయణ స్వామి దేవ-స్థానంలో గత కొంతకాలంగా ఆదిపత్య పో రు నెలకొంది. ఈ దేవస్థానాన్ని ఎండోమెంట్ పరిధిలోకి స్వీకరించింది. అంతకుమునుపు గ్రామస్తులు సూర్యనారాయణ సేవా సమితి పేరిట అభివృద్ధి చేశారు. కొందరు దాతలు దేవస్థానం చుట్టూ ఉన్న భూములను స్వామివారికి కారు చౌకగా విక్రయించారు. ఆ భూమికి రెక్కలు వచ్చాయి. భూధర కోట్ల విలువ చేస్తుంది. స్వామి కోసం రైతులు భూమిని అమ్మారు. స్వామి కార్యం, స్వకార్యం జరిగినట్లు అప్పట్లో వారు భావించారు.సూర్య నారాయణ సేవా సమితి వారికి, జీర్నోద్ధరణ చేసిన వ్యక్తికి అప్పట్లో విభేదాలు పొడ చూపాయి. దీంతో ఆయన జోక్యాన్ని స్థానికులు పెద్దలు కమిటీ విభేదించింది. స్థానికులే ఆధిపత్యాన్ని చేపట్టారు. ఇది కొంతకాలం గడిచింది. ఈ క్రమంలో రాష్ట్ర ఎండోమెంట్ అధికారులు దేవ-స్థానాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో సూర్యనారాయణ సేవా సమితి, జీర్నో ద్ధ రణకు పాల్పడిన వ్యక్తి, ఇరువురు ఏకమై దేవ-స్థానాన్ని తమకు అప్పగించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రతిసారి జరిగే రథసప్తమి వేడుకల సందర్భంగా ఈ వివాదాలు తెరపైకి వస్తున్నాయి. గత ఏడాది ఈవో నేతృత్వంలో, కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు నిర్వహించాలని హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఏడాది రథసప్తమి వేడుకల నిర్వహణ బాధ్యత తమకే అప్పగించాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించిన దరిమెల సూర్యనారాయణ సమితి వారికి వేడుకల నిర్వహణ బాధ్యత వేడుకలు ముగిసే వరకు అప్పగించింది. దేవస్థాన ఈవో పర్యవేక్షణలో రథసప్తమి వేడుకలు నిర్వహించి, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా దర్శన భాగ్యం కల్పించాలని అలాగే దేవస్థానానికి వచ్చే ఆదాయ వనరులను మొత్తం దేవస్థాన ఖాతాలో జమ చేసే విధంగా అధికారికి ఆదేశాలిచ్చింది.

ఈ వేడుకల నిర్వహణ విషయాల్లో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ మొదలు, స్థానిక ఈవో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోరుతూ కోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వుల్లో పేర్కొంది. దేవస్థాన కమిటీ వారు ఈ ఉత్తర్వులను తమకు అనుకూల తీర్పు ఇచ్చినట్లు పత్రికల్లో ప్రకటనలు గుప్పించారు.

ఉత్తర్వులకు తీర్పులకు తేడా తెలియకుండా భక్తులను దారి మళ్లించే ప్రకటనలు చేయటం సరికాదని అవగాహన రాహిత్యంతో కొన్ని పత్రికలు తీర్పు అని వక్రీకరించటం భావ్య0 కాదని కొందరు దేవస్థాన పెద్దలు పేర్కొన్నారు

ఇది తుది తీర్పు కాదని, కేవలం ఉత్తర్వులని కేవలం రథసప్తమి వేడుకల నిర్వహణ వరకే వర్తిస్తుందన్న విషయాలను గమనించాలనివారు కోరుతున్నారు

## సమాన వాటా అందరికి దక్కాలి
## ఎమ్మార్పీఎస్ నాయకులు



కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ ను కలిసి ఎస్సీలోని ఉప కులాలకు సమాన వాటాగా పంచాల్సిందేనని లికిత పూర్వకంగా నాయకులు రాజు, లక్ష్మన్న జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం రెవిన్యూ భవన్ లో ఎస్సీ ఏక సభ్య కమిషన్ చేర్మెన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను ఎస్సీలో ఎబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతూ సమాజంలో స్వేచ్ఛ,హక్కులు పొందడం ఎంత అవసరమో ప్రభుత్వ సంక్షేమ పలాలు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్నారు.న్యాయమైన వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి అనేక త్యాగలు బలి దానాలు చేసిన చరిత్ర ఉందన్నారు.ఇప్పటికైనా ఎస్సిల్లోని 59ఉప కులాలకు న్యాయం జరిగేలా చాడాలని ఎస్సీ ఏక సభ్య కమిషన్ చేర్మెన్ ను కోరారు.కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో ఘనంగా గ్రామ ఊరు దేవర్లు



కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మంగళవారం ఘనంగా గ్రామ ఊరు దేవర్లు చేపట్టడం జరుగుతున్నది, కడదరగుంట, ముద్దలాపురం,ఉ దిరిపికొండ గ్రామాలలో ఊరు దేవర్లు వైభవంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో ఆయా గ్రామాల ప్రజలు దేవర్ల నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కడదరగుంట గ్రామం నందు, సోమవారం మొదలుకొని మంగళవారం దినం లోకి బాగానే దేవర నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు పెద్దలు తెలిపారు, అలాగే ముద్దలాపురం గ్రామము నందు, మంగళవారం గ్రామదేవతలైన పెద్దమ్మ ముత్యాలమ్మ స్వాముల వారికి గ్రామ దేవతలకు బోనాల సమర్పించి, ఉరిదేవరను చేస్తున్నట్లు గ్రామ పెద్దలు సర్పంచ్ ధనుంజయ్యతెలిపారు, అలాగే ఉదిరిపికొండ గ్రామం నందు కూడా మంగళవారం రాత్రి ఊరిదేవరను చేస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు,

## గ్రామ దేవర్ల కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి
## సర్కిల్ ఇన్స్పెక్టర్



కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో స్థానిక మండల పరిధిలోని కడదరకుంట ,ముద్దలాపురం, ఉదిరింపుకొండ, గ్రామాలలో గ్రామదేవర కార్యక్రమాల నిర్వహిస్తున్న సందర్భంగా ఎక్కడ ఆవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ప్రశాంతంగా ఊరు దేవర కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించిన పశువైద్యాధికారిని



కూడేరు, జనవరి 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పశువులకు నట్టల సమస్యలకు నివారణ, అలాగే మినరల్ మిక్సర్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు, మాగం లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాసులు , నాగేంద్ర, మల్లికార్జున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించిన తాసిల్దార్ బ్రహ్మయ్య



శింగనమల, జనవరి 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లో సింగనమల మండలంలో

మట్ల గొంది గ్రామంలో సోమవారం నుండి రీ సర్వే జరుగుతున్న కార్యక్రమాన్ని తాసిల్దార్ బ్రహ్మయ్య పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములను కొలిచేటప్పుడు తప్పకుండా దగ్గరుండి సర్వే చేయించుకోవాలని సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించి రైతులకు సర్వేలో తోడ్పాటు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పునీత్ కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు సింగనమల తాతయ్య. సింగనమల సర్వేరు పవన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యక్ష దేవుడు శ్రీ సూర్య నారాయణుడు

- ప్రపంచంలో దక్షిణ ముఖంగా ఉన్న ఏకైక సూర్య దేవస్థానం
- గౌతమ బుద్ధుడు స్వామివారికి త్రికాల పూజలు
- ఏపీలో రెండవ దేవస్థానం
- దక్షిణ భారత దేశంలో మూడవ స్థానం
- ప్రపంచంలో దక్షిణ ముఖంగా ఉన్న ఏకైక దేవస్థానం.
- నేడు ఘనంగా రథసప్తమి వేడుకలు





ఉరవకొండ, జనవరి 20 (అనంత ప్రభ)

ప్రత్యక్ష దేవుడు శ్రీ సూర్యనారాయణడి రథసప్తమి వేడుకలు శుక్రవారం భక్తులు అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహిస్తున్నారు. ఓం నమో భగవతే సూర్యాయ నమః ప్రాతః కాలమున బ్రహ్మ దేవుని వలె,మధ్యాహ్న సమయమున నారాయణ స్వామి వలె, సాయం సంధ్యా సమయమున మహేశ్వరుని వలె త్రికాల పూజలు అందుకుంటున్నారు.

అనంతపురం జిల్లాఉరవకొండ పట్టణం నుంచి బళ్లారికి వెళ్లే రహదారి నుండినాలుగు కిలోమీటర్లు ప్రయాణించిన బుదగవి గ్రామం వస్తోంది.

13వ శతాబ్దంలో చోళ రాజులుఈ దేవస్థానాన్ని నిర్మించారు.మన రాష్ట్రంలో రెండవది గాను,దక్షిణ భారతదేశంలో మూడోదిగాను, యావత్ భారతదేశంలో ఎనిమిదవ దేవస్థానంగా ప్రపంచంలోదక్షిణ ముఖంగా ఉన్న ఏకైక సూర్య దేవస్థానం ఇది.. దక్షిణ దిక్కుకు అధిపతి అయినా యముడు సూర్యుని కుమారుడు. ఈ దేవాలయంలో పూజ, యగ్న,సూర్య నమస్కారాలు చేసినా లేదా చేయించినా అపమృత్యు భయం తొలగిపోయి సర్వ రోగాలు నయమవుతాయనేది నగ్నసత్యం. ఇక ఇక్కడి దేవస్థానంలో సూర్యనారాయణ స్వామికి అతని శిష్యుడు శ్రీరామదూత హనుమంతుడు సాస్తాంగ నమస్కారం చేస్తున్న శిల్పం ఒక విశేషం.

సూర్య భగవానుడు సాక్షాత్తుశ్రీమన్నారాయణ ని ప్రతిరూపం.కనుక ఆయనను సూర్యనారాయణ అని అంటారు.సూర్యుడు ప్రత్యక్ష దైవం.సకల చరాచరాలకు ఆయన ప్రధాన ఆధారం.కనుక త్రిసంధ్యలను సూర్య రూపంలో ఉన్న శ్రీమన్నారాయణ నిఆరాధించాలి. ప్రాత కాలమున బ్రహ్మ దేవునివలె భాస్కరుడు ప్రకృతిలోతన జీవమును నింపి చైతన్యం చేస్తారు. మధ్యాహ్న సమ-యంలో నారాయణడి రూపంలో తన కిరణాల ద్వారా సృష్టిలోని సంకటాలను రూపుమాపి దృష్టిని, ఆరోగ్యాన్ని చేకూర్చుతాడు. దినమంతయు వెలుగు, ఆనందాన్ని నింపుతాడు. సాయం సంధ్యా సమయమున మహేశ్వరుని రూపంలో మానవాళి విశ్రాంతిని తాపచులకు ముక్తిని ప్రసాదిస్తారు సంధ్యా సమయంలో అష్టాద్రికి వెళ్ళు భాస్కరుని సౌందర్యం అద్భుతమైనది. సాయం సంధ్య యోగులకు బ్రహ్మ సాక్షాత్కారమునకు గూర్చినట్టు పవిత్ర సమ-యం. మానవులు తమ తమ ఇష్టమైన గణేశుడు పరమశివుడు విష్ణువు మొదలగు వారిని సూర్య మండలము నందు ఉండేడి వారిగా భావించి ధ్యానించుట పరిపాటి. ఇది శాస్త్రీయమైన విధానం.

ప్రతి రథ సప్తమి భక్తులతో సూర్యుని ఆరాధించే పండుగ రథం దక్షణాయము నుండి ఉత్తరాయణం దిక్కున పయనం చేసే సమ-యానికి గుర్తుగా మహాభారత కాలం నుండి ఈ రథ సప్తమి జరుపబడుతుంది. ఈ రోజున మాఘ స్నానం, సూర్య నమ-స్కారాలు అరుణ పారాయణ హెూమం, దానం ధర్మం చేయుట వలన ఏడు జన్మలలో చేసిన పాపాలు తొలగునని శాస్త్ర గ్రంథాలలో తెలుపబడింది. కావున భక్తులు ఆలయంలో ప్రవేశించుటకు ముందు ఓం నమో భగవతే సూర్యాయ నమః మంత్రమును భక్తితో జపించుచూ మూడు,ఏడు,ఇరవై ఒక్క సార్లు ఆలయ ప్రదక్షిణలు గావించిన వారికి మనోభీష్టాలు తప్పక నె-రవేరుతాయి అనేది ప్రతీతి.

సూర్యనారాయణని నిష్ఠతో కొలిచే భక్తులకు అకాల మృత్యు భయాన్ని తొలగించి ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

స్థానిక ఒక కొండలో ఉన్న గవిలో బుద్ధుడు ధ్యానం ఆచరించాడు. అందుకే గ్రామానికి బుద్ధగవిగా పేరు వచ్చింది. బుద్ధగవి బూదగవిగా రూపాంతరం చెందింది. గౌతమ బుద్ధుడు సైతం ఇక్కడి దేవస్థానంలో స్వామివారికి త్రికాల పూజలు జరిపినట్టు స్థల పురాణం చెబుతుంది. ఎంతో ప్రసిద్ధి చెందిన సూర్యనారాయణ స్వామి దేవస్థానం ప్రపంచంలోనే దక్షిణ దిక్కున వెలసిన ఏకైక దేవస్థానం ఇది

AP 4PG 21 01 2025 TUESDAY qxp_Layout 1 20-01-2025 09:36 PM Page 3











# తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

# బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.


ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.



ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

# పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెళ్లి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్త్రవుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



# మీనాక్షి చౌదరి ఫస్ట్ క్రష్ ఎవరో తెలుసా.. ఎవరితో ప్రేమలో పడిందంటే?





చాలా మంది హీరోయిన్స్ విషయంలో తమ మొదటి సినిమా తోనే మంచి డెబ్యూ అందుకోవడంతో సాలిడ్ ఆఫర్స్ అందుకుంటారు కానీ కొందరి కేసుల్లో ఇలా ఉండదు. కొందరికి సరైన హిట్ రాకపోయినప్పటికీ వరుస ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. ఇలా ఒక ఫ్లాప్ బ్యూటీ తెలుగు సినిమా సహా సౌత్ లో మంచి హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారుతుంది.

కాగా ఆ హీరోయిన్ ఎవరో కాదు లేటెస్ట్ గా సంక్రాంతికి వస్తున్నాం తో సెన్సేషనల్ హిట్ అందుకున్న బ్యూటీ మీనాక్షి చౌదరి. కాగా మీనాక్షి సినిమాలోకి ఎంటర్ అయ్యిందే మాస్ మహారాజ ఖిలాడీ సినిమాతో అని అందరికీ తెలుసు. కాగా అందులో మీనాక్షి చూపించిన హాట్ షోకి తెలుగు యువత మెస్మరైజ్ కూడా అయ్యారు. అలా ఫ్లాప్ తోనే తన ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఈ తర్వాత ఏమాత్రం తగ్గలేదు.

ఇలా ఒక హిట్టు ఒక ఫ్లాప్ తో తెలుగు సినిమాలో తమిళ్ సినిమాలో హాట్ టాపిక్ గా ఈమె నిలిచింది. అయితే ప్రతీ హీరోయిన్ విషయంలో ఉన్నట్టే ఈమెకి కూడా ఏమన్నా లవ్ స్టోరీలు ఉన్నాయా, అఫైర్స్ ఉన్నాయా అనేది కూడా అప్పుడప్పుడూ చర్చకి వస్తాయి. కాగా ఇపుడు ఇలానే ఓ ఇంట్రెస్టింగ్ ప్రశ్న యాంకర్ సుమ నుంచి ఆమెకి ఎదురు కాగా ఈమె లైఫ్ లో ఇప్పుడు వరకు ఎవరికీ తెలియని ఇంట్రస్టింగ్ చాప్టర్ ని చెప్తున్నాను అని తెలిపింది.

కాగా ప్రతీ ఒక్కరికీ అమ్మాయిలో అబ్బాయిలో తమ లైఫ్ లో కనీసం ఒక్కసారి అయినా కూడా ఒక క్రష్ తప్పకుండా ఉంటారు అని చెప్పుకొచ్చింది. అలానే తన లైఫ్ లో కూడా ఒక క్రష్ ఉన్నారని చెప్పుకొచ్చింది. తన లైఫ్ లో అది కూడా తొమ్మిదో తరగతిలోనే అంటూ అసలు విషయం చెప్పింది. తన టీచర్ అంటే ఎంతో క్రష్ ని తాను మాత్రమే కాదు తమ క్లాస్ లో మిగతా అమ్మాయిలు అంతా ఆ టీచర్ కి ఫ్లాట్ అయ్యిపోయాం అంటూ తన ఫస్ట్ క్రష్ కోసం రివీల్ చేసింది.

అయితే ఇపుడు మాత్రం ఎవరు లేరు అన్నట్టే చెప్పుకొచ్చింది. సినిమాలో కానీ బయట కానీ ఎలాంటి ప్రేమ వ్యవహారాలు లేవని అంటుంది. కాగా ఇదే సందర్భంలో తన పెళ్లి కోసం కూడా ఓపెన్ అయ్యింది. అయితే పెళ్లి చేసుకుంటాను కానీ ఇప్పుడప్పుడే కాదు కొంత సమయం తర్వాత చేసుకుంటాను అంటూ పెళ్లిపై కూడా ఒక క్లారిటీ ఇచ్చేసింది ఈ హ్యాపెనింగ్ హాట్ బ్యూటీ. కాగా ఈ కొన్ని నెలల్లోనే తమిళ్ నుంచి ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అలాగే తెలుగులో మెకానిక్ రాకీ ఇపుడు సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాలతో పలకరించింది. ఇక ముందు కూడా మరిన్ని సినిమాలు తెలుగులో మరియు తమిళ్ లో కూడా చేస్తుంది.

## సినిమా

# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వయంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవసరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com